


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 28 మార్చి 2024 11 పేజీలు


## ప్రభుత్వ కార్యాలయాలకు వర్తించని

# ఎన్నికల కోడ్..?






- గత ప్రభుత్వ హయాంలో కార్యాలయాలకు పార్టీ రంగు
- ప్రస్తుత ప్రభుత్వంలో చర్యలు శూన్యం
- పట్టించుకోని అధికారులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
**బోనాల వెంకటేశ్**

ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తూ.. రోజు వెళ్లే వారి కార్యాలయా లకు వేసిన రంగు... రోజు చూస్తూ ఉన్నా కూడా.. ప్రభుత్వ నియమా వళికి విరుద్ధంగా గత ప్రభుత్వాలు వేసిన గులాబీ రంగు అలాగే ఉండడం.. అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.... ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అధికారులు రంగులు తొలగించకపోవడం విడ్డూరం... గత ప్రభుత్వం నియమాలకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయలకు తమ పార్టీ రంగు అయిన గులాబీ రంగు వేశారు. ఎన్నికల వేళ కొన్ని కార్యాలయాలకు అధికారులు గుర్తించి రంగును మార్చిన చాలా వరకు ప్రభుత్వ కార్యాలయాలకు గులాబీ రంగు అలాగే ఉంది. గత ప్రభుత్వాన్ని చేసిన పనులను ఈ ప్రభుత్వంలో సరిదిద్దకపోవడం విడ్డూరం... కొత్త ప్రభుత్వం వచ్చిన కూడా గత ప్రభుత్వం చేసిన తప్పులను ఇప్పుడు అధికారులు సరిదిద్దడం లేదు.. ఎన్నికల నియ మాలు ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలలో పార్టీలకు గానీ,ప్రభుత్వానికి గాని సంభందించిన ఏలాంటి ప్రకటనలు, గుర్తులు ఉండకూడదు. ప్రస్తుత ప్రభుత్వం దీనిని గమనించకపోవడం.. ప్రభుత్వ అధికారులు చూస్తూ ఉంటూ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆలోచించాల్సిన విషయం... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు గులాబి రంగు అలాగే ఉంది. ఉన్నత అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలకు ఉన్న పార్టీ రంగును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు..


రామగిరి మండల పరిషత్ కార్యాలయం


ముత్తారం మండలపరిషత్ కార్యాలయం


వేములవాడ మండల పరిషత్ కార్యాలయం

## యువకుని ఆత్మహత్య యత్నం

### - కాపాడిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్



**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డులో బుధవారం మణి కుమార్ (30) అనే యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ జుబేర్ యువకున్ని హాస్పిటల్‌కు తరలించి ప్రాణాలు కాపాడాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య యత్నం చేసినట్టు బాధితుడు తెలిపాడు. సమయానికి స్పందించి యువకుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ జుబేర్ ను పలువురు అభినందించారు.

## కొండగట్టు అంజన్న

### హుండీ ఆదాయం రూ.1 కోటి 11 లక్షలు

**సూర్య మల్యాల**



(వివరాలు 2లో)

## కట్టుకున్న భార్యను కడతేర్చిన భర్త

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వ్యాల పున్నం రెడ్డి భార్య రజిత(38) ఇద్దరి దాంపత్య జీవితం కొద్ది కాలం పాటు అన్యోన్యంగా ఉండేది, ఈ క్రమంలో భర్త తాగుడుకు బానిస కావడంతో కొద్ది రోజుల నుండి భార్యభర్తలకు తరచూ గోడవలు జరుగుతుండేవని. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి ఫుల్‌గా మద్యం సేవించి ఇంటికి వచ్చిన భర్త పున్నంరెడ్డి తన భార్యతో రజితతో గొడవపడ్డారు. ఇరువురి మధ్య వాగ్వాదం మాట మాట పెరిగడంతో. సహనం కోల్పోయిన భర్త పున్నంరెడ్డి భార్య రజిత తలపై ఇనుప రాడ్డుతో బలంగా కొట్టాడంతో రజితకు తీవ్రంగా రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందింది అని తెలిపారు, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకునిని దర్యాప్తు ప్రారంభించారు.

## పంచాయతీ రాజ్ శాఖ

# అధికారులు నిర్లక్ష్యం వీడండి

### - పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయించండి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

(వివరాలు 2లో)

# పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందిస్తాం



**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

పంట నష్ట పోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందిస్తాం అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో బుధవారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రబీ సాగు నీటి సమస్యల పై బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడడం విస్మయం కలుగుతుందని, సాగు నీటి సమస్యకు నైతికంగా బీ ఆర్ ఎస్ నాయకులు బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం పంటలు తడి ఆరిపో కుండా, చివరి వరకు పంటలను కాపాడాలని ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నీరు విడుదల చేస్తోందన్నారు. రైతుల్లో ఆందోళన చెందేలా, హరీష్ రావు వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల నుండి ఎప్పుడైనా పంట నష్ట పరిహారం చెల్లించారా అని హరీష్ రావును ప్రశ్నించారు. కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతులు పంట రుణాల చెల్లింపుల పై రైతులు ఆందోళన చెందవద్దన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రు.10 వేలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని పంటల బీమా పథకం అమల్లోకి తీసుకు రావడంతో పాటు, రైతులు చెలించాల్సిన ప్రీమియం సైతం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది అని వివరించారు. నిజామాబాద్ బీ అర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కి చక్కెర ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభించారో కూడా తెలియకపోతే ఎలా అని ఎద్దేవా చేశారు మెట్‌పల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ. చక్కెర ఫ్యాక్టరీ అమ్మకానికి 51 శాతం పెట్టింది టీడీపీ, బిజెపి మిత్ర పక్షం. చక్కెర ఫ్యాక్టరీ నీ బిజెపి ఎం పి గోకరాజు గంగరాజు కొనుగోలు చేశారని వివరించారు. ఎంపిగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా ముతబడింది. ప్రతి శాసన సభ సమావేశంలో చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని తాను చర్చ లేవనెత్తిన అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. కేంద్రంలో బీజేపీ పాలన ఉన్నప్పటికీ ఐదేళ్ల లో ఏమీ చేయని అరవింద్ మరో సారి ఎన్నికల్లో ఓటు వేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం చేయించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపడుతామని, చక్కెర కర్మాగారం పునః ప్రారంభం, మద్దతు ధర కల్పన, కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసానిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దుర్గయ్య, పాల్గొన్నారు.



## వాహనాల పార్కింగ్ కొరకు పార్కింగ్ స్థలాలు కేటాయింపు

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీముల్లా ఖాన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ అంత రాయం కలగకుండా తీసుకునే నియంత్రణ చర్య ల్లో భాగంగా మున్సిపల్ శాఖ సమన్వ యంతో , ప్రస్తుతానికి రెండు చోట్ల, ఒకటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ బిల్డింగ్ ప్రాంతం కాగా (కలెక్టర్ క్యాంపు ఆఫీస్ ఎదురుగా గల), మరొకటి పాత మున్సిపల్ బిల్డింగ్ ప్రాంతాలను పార్కింగ్ స్థలాలుగా గుర్తించి మార్కెట్‌కు వచ్చే ప్రజల వాహ నాల పార్కింగ్ కొరకు కేటాయించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఖరీ ముల్లా ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్నీ గ్రహించి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా మాంగళ్య షాపింగ్ మాల్ వరకు వున్న రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని , ట్రాఫిక్ పోలీసులకు సహకరించా లని కోరారు. కాదని ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైన జరిమానాలు విధించబడతా యని ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ స్వామి తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడండి

**- పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయించండి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పంచాయతీ రాజ్ శాఖ అధికారులు బాధ్యత యుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్ ఈఈ, ఏఈలు, డీఈలతో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పెండింగ్ సీసీ రోడ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిధులు ఉన్న నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని, బాధ్యతయుతంగా మెలగాలని సూచించారు. మార్చి 31 లోగా పనులు పూర్తి చేయకపోతే నిధులు లాప్స్ అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిధులు ఉండి కూడా పనులు చేయకపోవడం సరైంది కాదని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి రెండు, మూడు రోజుల్లో పెండింగ్ సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం రాత్రిలోగా పెండింగ్ పనుల వివరాలను అందించాలని పేర్కొన్నారు. లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డి ఓ శ్రీధర్, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, ఆయా మండలాల పీఆర్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగ్రహాలను సందర్శించారు. బాల సదన్ లోని పిల్లలతో కలిసి ముచ్చటించారు, పిల్లలు బాల్యం నుండే మంచి నడవడికని అలవర్చుకోవాలని పాఠశాల నుండి వచ్చిన వెంటనే పరిశుభ్రతను పాటించాలని, పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు, అలాగే ఆహార పదార్థాలను నిలువచేసే గదిని తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే బాలసదన్ లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తనిఖీలు నిర్వహించారు. తరువాత శిశుగృహ ను సందర్శించి వారికి అందిస్తున్న ఆహారాలను, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిశు గృహలో ఉన్న పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశు గృహము తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, పిల్లలకి అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, బాల సేదన్ నిర్వాహకురాలు సంతోషి శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ- సేవ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.. డాక్టర్ డి. హేమంత్ కుమార్

**సూర్య పెద్దపల్లి**



సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 ఈ సేవ కేంద్రాలను బుధవారం చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా డాక్టర్ డి. వై.చంద్ర చౌడు వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా న్యాయస్థానంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి. హేమంత్ కుమార్ ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సేవ కేంద్రం పనితీరు, కేంద్రం యొక్క ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్, జూనియర్ సివిల్ జడ్జ్ కే.రాణి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడండి


**- ఫీల్డ్ కు వెళ్ళండి.. సమస్య తెలుసుకోండి.. - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అసలే వేసవి కాలం.. గ్రామాలకు వెళ్ళండి.. ప్రజలతో మమేకమై.. తాగునీటి సమస్యలు తెలుసుకోండి.. ఎక్కడ ఇబ్బందులు లేకుండా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోండి.. అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తాగునీటి సరఫరాపై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలతో పాటు పట్టణాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు



పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి 210 అత్యవసర పనులు చేపట్టేందుకు వివిధ గ్రాంట్ల కింద రూ.5.08 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో చేపట్టిన బోర్ వెల్స్, పంపుసెట్లు మిగతా అత్యవసర మరమత్తు పనులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి రోజు గ్రామాలను సందర్శించాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల వారీగా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. ఎల్ఎం డీ రిజర్వాయర్ లో రోజురోజుకు నీటి నిల్వలు తగ్గుతున్నాయని, ఆయా గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటుతు న్నాయని పేర్కొన్నారు. పరిస్థితిని అర్థం చేసుకొని ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, వృధా చేయవద్దని సూచించారు. అధికారులు ఎలాంటి



ఆటంకాలు లేకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలను విజిట్ చేయాలని సూచించారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ అంజన్ రావు, మిషన్ భగీరథ ఈఈ రామ్ కుమార్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.1 కోటి11 లక్షలు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం 48రోజులగాను హుండీ లెక్కింపు చేపట్టారు నగదు రూ.. 1 కోటి 11లక్షల7వేల 329 బంగారం 74 గ్రాములు వెండి 5 కిలోలు 500 గ్రాముల 40విదేశీ కరెన్సీ నోట్లు భక్తులు సమర్పించుకు న్నట్టు ఆలయ ఈవో ఏ చంద్రశేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ వై అంజయ్య సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ సునీల్ కుమార్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ రమణరెడ్డి ఆలయ సిబ్బందులు తదితరులుపాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి బోనాలతో సుభిక్షంగా పాడిపంటలు

**- గ్రామ దేవతలకు నిలయాలు పల్లెలు - సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబాలు గ్రామాలు**

**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

**సూర్య, వీణవంక**



పోచమ్మ తల్లి బోనాలతో సుభిక్షంగా పాడిపంటలు పండుతాయని, గ్రామ దేవతలకు నిలయాలు పల్లెలు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. బుధవారం వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లి పలు దేవాలయాల్లో, దేవాలయ ఉత్సవాల్లో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చల్లూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజులో భాగంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో హారతి సమర్పిస్తూ బ్రాహ్మణ ఆశీర్వచనాలు అంద జేశారు. రథోత్సవం సందర్భంగా రథంపై టెంకా య కొట్టి పూజ లు జరిపారు. అనంతరం అదే గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో జరుగు తున్న పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొని, మహిళలతో కాసేపు ముచ్చటించారు. మడెలయ్య దేవాలయంలో టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మామిడా లపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిక్షేపించనున్న శ్రీ రాజారాజేశ్వర దేవాలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద బ్రాహ్మణులు మంత్రోత్సవాల నడుమ, దేవత ఆశీర్వాదములు అందజేస్తూ, అక్షింతలు వేస్తూ, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు జరిపిస్తూ ప్రణవ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టెంకాయ కొట్టి స్వామివారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ గ్రామానికి అండగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనలు అవసరమని, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలే ఈ గ్రామాలు అని పేర్కొన్నారు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదాలు వల్ల పాడిపంటలు బాగా పండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా పడాలని కోరుకున్నారు. అనంతరం మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల లావణ్య - రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో మహా అన్నదాన తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ఆనందంగా స్వీకరించారు. ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు శ్యాం సుందర్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు, రెడ్డి సంఘం సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అడిగొప్పుల సంపత్, మాజీ ఎంపిటిసి మూల రజిత - పుల్లారెడ్డి, శ్రీరామోజు చంద్రమౌళి, మాజీ సర్పంచ్ బండ సుజాత - కిషన్ రెడ్డి, తాళ్లపెల్లి తిరుమలేష్, కనకం వెంకటస్వామి, నరసింహారెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, సత్యానారాయణ, రాంగోపాల్ రెడ్డి, యూత్ నాయకులు సజ్జాద్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి వృధాను అరికట్టాలి

**- సామాజిక కార్యకర్త వేణుగోపాల్**

**సూర్య, హుజురాబాద్**



వేసవికాలంలో నీటి కొరత నెలకొనే పరిస్థితి ఉన్న తరుణంలో కొందరు నీటిని వృధా చేస్తూ, తాగునీటి ఎద్దడికీ కారకులవుతున్నారని, తక్షణమే నీటి వృధాను ప్రజలు స్వచ్ఛందంగా అరికట్టాలని సామా జిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ కోరారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించక వర్షాలు తక్కువ పడ్డాయని, దీంతో నీటి ఎద్దడి నెలకొందని ఆయన అన్నారు. ఎంతో ముందు చూపుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా పట్టణాలలో, గ్రామాలలో ఇంటింటికి పైపు లైన్లు వేసి నీటి సౌకర్యం కల్పించగా కొందరు మిషన్ భగీరథ నీరును పట్టించుకోకుండా పైపులను వృధాగా వదిలేస్తుండడంతో నీరు వృధాగా పోతుందని, అలాగే వాకిళ్ళు, మోటార్ పైపులతో పడుతూ నీళ్లను వృధా చేస్తూ తాగునీటి కొరత సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్క రాష్టలైన కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో నీటి ఎద్దడి నెలకొని అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండగా చూసి కూడా ఇక్కడి ప్రజలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రానంతవరకు నీటి వృధా జరుగుతూనే ఉంటుందని, ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తాగునీటి ఎద్దడి పూర్తిస్థాయిలో రాకముందే మేలుకొని నీటిని పొదుపుగా వాడుకుంటూ నీటి వృధాను అరికట్టాలని ఆయన తెలిపారు. అధికారులు సైతం ప్రజలకు నీటి వృధాపై అవగాహన కల్పించి, తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## టెట్ పరీక్ష ఫీజు తగ్గించండి..

**- బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ లోని భాగ్యనగర్ లో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికేయుల సమావేశంలో టెట్ 2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచిందన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఒక పరీక్ష ఫీజు రూ200 వందలు ఉండే రెండు రాస్తే 400రూ మాత్రమే తీసుకోవడం జరిగిందని, అయితే త్వరలో జరిగే టెట్ పరీక్ష ఫీజు ఒకటి రాస్తే 1000 రూ, రెండు రాస్తే 2000రూ వరకు పెంచడం సమంజసం కాదన్నారు . పెంచిన ఫీజుల వల్ల నిరుపేద మధ్యతరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుందని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ నిరుద్యోగుల కోసం ఏ పరీక్ష రాసిన ఫీజు లేకుండా ఉచితంగా ఏర్పాటు చేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఫీజులు పెంచడం సరికాదన్నారు. దీని ద్వారా అభ్యర్థులపై పెనుబారం పడుతుంది. కావున తక్షణమే టెట్ ఫీజు తగ్గించాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని , న్యాయం చేయలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఆదేశాలు ఇవ్వాలని లేని పక్షంలో విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మందకృష్ణను విమర్శించడం అనైతికం

**సూర్య, హుజురాబాద్**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లను మాదిగ ద్రోహులని కాంగ్రెస్ నాయకుడు సొల్లు బాబు విమర్శించడం అనైతికమని, వెంటనే ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం అన్నారు. బుధవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా అణగారిన వర్గాల పక్షాన పెద్దదిక్కుగా నిరంతరం ఉద్యమాలు చేస్తున్న గొప్ప మనిషి మందకృష్ణ అని అన్నారు. గతంలో సుద్దాల దేవయ్య, గీతారెడ్డి వంటి మాల సోదరులకు ఎన్నోసార్లు కృష్ణ అండగా నిలబడి పోరాడిన చరిత్రను సొల్లు బాబు మర్చిపోవడం సిగ్గుచేటని అన్నారు. ఆయనను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎంఈఎఫ్ నాయకులు కలవల మల్లయ్య, మొలుగూరి అశోక్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా సాయి బాబా ప్రధాన ఆలయ వార్షికోత్సవం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణములోని సాయిబాబా ప్రధాన ఆలయం ప్రథమ వార్షికోత్సవం ఆలయ ట్రస్టు ఘనంగా నిర్వహించింది. అన్న ప్రసాదం స్వీకరించడానికి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉదయం నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. నగర సంకీర్తన, హోమం, పల్లకీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించదానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారని ట్రస్ట్ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండె లింగన్న, డోలి రాజయ్య, దూస రాము,కటకం మహేష్, మామిడాల వెంకటాద్రి, తాటిపెల్లి అంజయ్య,గుర్రం చంద్రారెడ్డి, బ్రాహ్మణపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## దహన సంస్కారాలకు 3వేల ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపల్ పరిధిలో సిఎస్ఐ చర్చి దగ్గర కొత్తూరి హనుమమ్మ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలిది నిరుపేద కుటుంబం కావడంతో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ తరపున వారి దహన సంస్కారాల నిమిత్తం 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిట్ట కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, దుడం ఈశ్వర్, గంగు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

## రాంనగర్ పెయింటింగ్ కార్మిక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం రాంనగర్ కృషి బిల్డింగ్ పెయింటింగ్ కార్మికుల సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. రాంనగర్ పెయింటర్స్ సమక్షంలో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో 2024 సంవత్సరమునకు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు గా మ్యాక రమాకాంత్, ప్రధాన కార్యదర్శి గా కోరుకంటి కుమార్, కోశాధికారి రమాటేంకి శ్రీనివాస్ లతోపాటు వందమంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏర్పాటయింది.



## ఘనంగా కాలభైరవ విగ్రహ ప్రతిష్ట

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం మార్కండేయ నగర్ లో బుధవారం శ్రీ కాలభైరవ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.. విగ్రహ దాత , బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ అర్చకులు సంపత్ శర్మ, వేద పండితులు చెన్నూరు సృజన్ శర్మల వేదమం త్రోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమటం తిరుపతి, బైరి ప్రకాష్, మహేష్, గుంజేటి శివకుమార్,అవదుర్తి శ్రీనివాస్, అందె మహేష్ , కిషోర్, నల్ల రాజేశం, బేతి బిక్షపతి, మంచికట్ల సూర్య భాను, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత అభివృద్ధికి కృషి

**- సహాయ సంచాలకులు చరణ్**

**సూర్య, హుజురాబాద్**

చేనేత సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సహాయ సంచాలకులు చరణ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం 70 వ వార్షిక 81 వ మహాసభ జరిగింది. సభకు సంఘ పర్సనల్ ఇంచార్జీ ఎలిగేటి ఉపేందర్ అధ్యక్షత వహించగా, అభివృద్ధి అధికారి వై. శ్రీకాంత్ రెడ్డి, బి. అనిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సభ్యులు నూతన ఆవిష్కరణల ప్రకారం వస్త్రాలను ఉత్పత్తి చేయాలని, సంఘ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. సభ్యులు నవీన రకాల ఉత్పత్తులను నాణ్యతతో తయారు చేయాలని, చేనేత మిత్ర డబ్బులను, తృప్తి డబ్బులను విడుదల చేయడంలో సహాయపడతారని అన్నారు. వస్త్ర ఖరీదుకు తమ సహాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. సంఘ నాయకులు మాట్లాడుతూ అధిక మొత్తం ఉత్పత్తి వస్త్రాలు నిల్వయుండి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గత ఆరు నెలలుగా చేనేత మిత్ర డబ్బులు రావడం లేదని, వెంటనే వాటిని ఇప్పించాలని కోరారు. ఈ మహాసభలో సంఘం నాయకులు వేముల యాదగిరి, గుండేటి మహాదేవ్, సుధాకర్, సత్యనారాయణ, సుధాకర్, సుమలత, తిరుపతి, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు బస్ సౌకర్యం కల్పించాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**సూర్య జగిత్యాల టౌన్**

గంగపూర్, గుట్రాజ్ పల్లి, అనంతారం గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల డిపో మేనేజర్ సునీత ను కలిసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరి ంచాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీలు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన బస్సు మూణ్ణాళ్ల ముచ్చట గానే మిగిలిందని ఎద్దేవ చేశారు. వెల్గటూర్ నుండి జగిత్యాల వయా గంగాపూర్, గుట్రాజ్ పల్లి ,అనంతారం పాత బస్ రూట్ ను పునరుద్ధ రించాలని కోరారు. గుట్రాజ్ పల్లి ప్రజలు అనేక మార్లు బస్సు సౌకర్యం కల్పించాలని తనకు వినతి పత్రం అందజేశారని, నేను సైతం డి ఎంకు వినతి పత్రాన్ని అందజేయటం జరిగింద న్నారు. ఎన్నికలకు ముందు బస్‌ను ప్రారం భించి ఆ తర్వాత నిలిపివేశారని అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత అయా గ్రామాల్లో ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మన్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ లు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన బస్సు మూణ్ణాళ్ల ముచ్చట గానే మిగిలింది అని అన్నారు. ప్రభుత్వం,అధికారులు చొరవ చూపి ప్రజలకు అర్ టి సి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రజల రద్దీకి అనుగుణంగా అయా రూట్ లలో నూతన బస్ లు కేటాయించాలి అన్నారు.రవాణ శాఖ మంత్రి దృష్టికి సైతం సమస్యను తీసుకెళ్తాను..రద్దీకి అనుగుణంగా నూతన బస్ లు బస్ సౌకర్యం లేని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని, జగిత్యాల డిపో కు 20 నూతన బస్ లు కేటా యించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్రాజ్ పల్లి మాజీ సర్పంచ్ బాల ముకుం దం,గంగాపూర్ మాజీ సర్పంచ్ జగన్, తదితరులు ఉన్నారు.

## ఎఐఎంఎ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా చుక్క గంగారెడ్డి

**సూర్య జగిత్యాల**



ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ (ఎఐఎంఎ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా చుక్క గంగారెడ్డి బుధవారం ఎన్నికయ్యారు. ఈనెల 17వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ఆన్ లైన్ లో ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష పదవికి ఈ ఎన్ని కలను ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ వారు నిర్వహించారు. ఇంద ులో ఐదుగురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధి లోని సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు చెందిన జర్నలిస్టులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇట్టి ఎన్నికల ఫలితాలను ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ వారు బుధవారం మధ్యాహ్నం 12-15గంటలకు ప్రకటించారు. ఇట్టి ఎన్నికల్లో జగిత్యాల జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి పోలైన ఓట్లలో 79 శాతం ఓట్లు సాధించి భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. తనపై ఎంతో విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన జర్నలిస్టులకు ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు. ఉమ్మడి కరీ ంనగర్ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం, సమస్యల పరి ష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆల్ ఇండియా మీడియా అసోసియేషన్ వారి ఆదేశాలను పాటిస్తూ, వారి సూచ నల మేరకు నడుచు కుంటూ, సంఘం అభివృద్ధి కోసం, జర్నలిస్టుల సంక్షే మం కోసం పాటు పడు తానని పేర్కొన్నారు. ఇట్టి ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించిన ఆల్ ఇండి యా మీడియా అసోసియేషన్ కు, తనను ఎన్నుకున్న ఓటర్ మహాశయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి సింగిల్ విండో డైరెక్టర్లు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన మహదేవ స్వామి ఆలయ చైర్మన్ సింగిల్ విండో డైరెక్టర్ పిట్టల నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ వోలేపు రాజేష్ లు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింహారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, ఎం ఏ నయిం, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షురాలు మచ్చ కవిత, బోయినిపల్లి సత్యంరావు ,ఆడెపు మధు, గుర్రాల ప్రవీ ణ్ ,మ్యాకల నర్సయ్య ,దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, అక్బర్ ,సోగ్రాభి ,అశోక్ ,కిషోర్ , కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకు లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఓటర్ల చైతన్యంకే 5కే రన్.

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ రాం బాబు.**

**సూర్య జగిత్యాల**

ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా ఓటర్లలో చైతన్యం కోసం 5కే రన్ నిర్వహి స్తున్నామని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాం బాబు అన్నారు. బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జగిత్యాలలోని వివేకానంద స్టేడియంలో 5కే రన్ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వివేకానంద స్టేడియం నుంచి కొత్త బస్‌స్టాండ్ వరకు ఈ రన్ కార్యక్రమం కొనసాగింది.ఈ సంద ర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ లోక సభ ఎన్నికల్లో ఓటర్లు అంద రూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహి స్తున్నా మన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వోటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.18 ఏళ్లు నిండిన వారు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో పి.మధు సూదన్, జిల్లా వైద్యాధికారి పి.శ్రీధర్,ఏఎస్పీ శివం, అర్బన్ తహశీల్దార్ వరందన్,రూరల్ తహశీల్దార్ రామ్ మోహన్, యువ జన,క్రీడల అధికారి రవికుమార్,మెప్మా పి.డి.శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధి కారి వాణిశ్రీ, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఉపా ధ్యక్షులు హన్మంత్ రెడ్డి,యాకూబ్, ఎస్.కె.ఎన్.ఆర్.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆశోక్, తహ శీల్దార్లు, స్త్రీ శిశు సంక్షేమ సూపర్ వైజర్లు, దివ్యంగులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ పట్నాలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల రూరల్ మండల్ కండ్లపెల్లి గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్ల మ్మ పట్నాలు బోనాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కండ్లపెల్లి గ్రామ బూత్ అధ్యక్షులు కత్తి మొగిలి,మోత్కూరి శ్రీనివాస్, నర్సయ్య, గౌడ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఒక వజ్రాయుధం

**-కోరుట్ల ఆర్డిఓ ఆనంద్ కుమార్**

**సూర్య -కోరుట్ల**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది ఒక వజ్రాయుధమని ఆ ఓటు హక్కును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఆర్డిఓ ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు ఓటరు అవగాహన సందర్భంగా 5కే రన్ ను రెవెన్యూ, మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి జాతీయ రహదారి వెంబడి భారీ ర్యాలీ నిర్వహించి నంది చౌరస్తా వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న వారు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. అధికారులు పట్టణంతోపాటు గ్రామాలలో ఓటర్లకు అవగాహన కల్పించి ఓటు యొక్క ఆవ శ్యకతను వివ రించి వారిని చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహ సిల్దార్ ఇట్యాలకిషన్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పి ఆర్ బి ఎం కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

**సూర్య, కోరుట్ల టౌన్**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి అధ్వర్యంలో కోరుట్ల పద్మశాలి సంఘ భవనంలో బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కాగా ఈ శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ, 2డి-ఎకో వంటి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రావణ్ మాట్లా డుతూ ఎంతో ఖరీదైన గుండె పరీక్షలను ఉచితంగా అందుబాటులోకి తీసు కొచ్చా మని, దీంతో గుండెకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న వెంట నే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. గుండె సమస్యలు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించే సదుపాయం ఉందని తెలి పారు. గుండె సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ సిబ్బంది చంద్రశేఖర్, కుంబాజి సాయితేజ, పద్మశాలి సం ఘం నాయకులు రుద్ర శ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, ఎక్కల్ దేవి నవీన్, ము ల్క ప్రసాద్, గడ్డం మధు, కైరంకొండ రాజగంగాధర్, గుండేటి రాజశేఖర్, అందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ విగ్రహాల ప్రతిష్ట

**సూర్య జగిత్యాల**

సారంగాపూర్ మండల కేంద్రంలో శ్రీ మహాలక్ష్మి సమేత సారగమ్మ, బంగారు పోచమ్మ, ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ డా. బోగ శ్రావణి ప్రవీణ్ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం, చెరుకు గంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి,మహిపల్, అజయ్, సతీష్, యశ్వంత్, మధురెడ్డి, సంజీవ్, వసంత్, సాయి, వెంకటేష్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పట్నాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం రేణుక ఎల్లమ్మ పట్నాలు ఘనంగా నిర్వపి ాంచారు. ఈ కార్య క్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ బషీర్ స్థానిక మండల ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాల చెల్లింపుల పై రైతులు ఆందోళన చెందవద్దు..

## - రైతు బిడ్డగా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాను
## - ఎంపిగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా మూతబడింది - ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తాను రైతుబిడ్డగా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని పంట రుణ మాఫీపై రైతులు ఆందోళన చెందవద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రబీ సాగు నీటి సమస్యల పై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విస్మయం కలుగుతుందని, అక్టోబర్ లో ప్రణాళికలు రూపొందించకుండ ఎస్ ఆర్ ఎస్ పీ నీటి నీ తరలించడం తో సాగు నీటి సమస్య తలెత్తిందని విమర్శించారు. ఎస్ ఆర్ ఎస్ పి నుండి 10 టీఎంసీ ల నీరు తరలించడంతో సమస్య తలెత్తిందని సాగు నీటి సమస్య కు నైతికంగా బీఆర్ఎస్ నాయకులు బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు తడి ఆరిపోకుండా, చివరి వరకు పంటలను కాపాడాలని ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా నీరు విడుదల చేస్తోందని, రైతులు ఆందోళన చెందేలా, హరీష్ రావు వాస్తవాలను వక్రీకరిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. హరీష్ రావు ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియాలని, గత ప్రభుత్వం దీర్ఘకాలిక అప్పుల పై వడ్డీ రాయితీ పూర్తిగా ఎత్తివేసిందని, పంట భీమా పథకానికి నిధులు చెల్లించలేక పథకాన్ని ఎత్తివేశారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు పదేళ్ల నుండి ఎప్పుడైనా పంట నష్ట పరిహారం చెల్లించారా అని హరీష్ రావు ను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు గడిచిన రుణ మాఫీ చేయలేదు మీరు కూడా మాట్లాడుతారా అని హరీష్ రావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాలకు సంభందించి



నోటీసులు ఇస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారు. రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, పంట రుణాలకు సంబంధించి రైతుల పై ఎటువంటి చర్యలు చేపట్టవద్దు అని, రైతులు చెల్లించవలసిన రుణాలకు ప్రభుత్వం పూచి కత్తుగా ఉంటు, రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపడుతామన్నారు. పంట నష్టం పరి హారం చెల్లించేలా అంచనాలు రూపొందించి, చర్యలు చేపడుతున్నామని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రు.10 వేలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని పంటల బీమా పథకం అమల్లోకి తీసుకురావడంతో పాటు, రైతులు చెలించాల్సిన ప్రీమియం సైతం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని, పంట నష్ట పోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్ బీ అర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కి చక్కెర ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభించారో కూడా తెలియకపోతే ఎలా అని ఎద్దేవా చేశారు. మెట్ పల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని, చక్కెర ఫ్యాక్టరీ 51 శాతం అమ్మకానికి పెట్టింది టీడీపీ, బిజెపి మిత్ర పక్షం చక్కెర ఫ్యాక్టరీ నీ బిజెపి ఎం పి గోకరాజు గంగరాజు కొనుగోలు. చేశారనీ అన్నారు. ఎంపిగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా ముతబడిందని దానిని పునః ప్రారంభించేందుకు వేలాది మంది రైతులు అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి టిఆర్ఎస్ నాయకులకు వినతి పత్రాలు అందించి నా సైతం టిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని చెత్తబుట్టలో పడవేసిందని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రతి శాసన సభ సమావేశంలో చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని తాను చర్చ లేవనెత్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు. బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి శాసన సభ్యుడిగా ఉన్న కాలం లో సారంగాపూర్ చక్కెర కర్మాగారం ముతబడింది అని గుర్తు చేశారు ఎవరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారో, ఏ పార్టీ ఏం చేసింది అన్ని అంశాలు రైతులు గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ గా చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని శ్రీధర్ బాబు చైర్మన్ గా కమిటీ వేశామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ పాలన ఉన్నప్పటికీ ఐదేళ్ల లో ఏమీ చేయని అరవింద్ మరో సారి ఎన్నికల్లో ఓటు వేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని బిజెపి అభ్యర్థి అరవింద్ పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం చేయించే బాధ్యత తనది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపడుతామని, చక్కెర కర్మాగారం పునః ప్రారంభం, మద్దతు ధర కల్పన కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా నిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్ దుర్గయ్య, తోపారపు రజనీకాంత్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తమోహన్, ద్యావర శ్రీనివాస్, గంగ మహేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ తో ఉద్యోగులకు భద్రత

**సూర్య, హుజురాబాద్ రూరల్**




ఏ రంగంలో పనిచేసే ఉద్యోగులైనా సరే పిఎఫ్ చెల్లిస్తే ఉద్యోగులకు భద్రత ఉంటుందని ఈపీఎఫ్ నోడల్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజురా బాద్‌లోని పరకాల క్రాస్ వద్ద గల నాగార్జున డైరీ లో ఏర్పా టు చేసిన అవగాహన సదస్సు జరిగింది. పిఎఫ్ చెల్లించడం వల్ల ఒక ఉద్యోగి పిఎఫ్ ఎంత చెల్లిస్తారో సంస్థ కూడా తిరిగి అంతే చెల్లిస్తుందని, దీనివల్ల ఉద్యోగికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వరుసగా పది సంవత్సరాలు పీఎఫ్ చెల్లిస్తే వారికి భవిష్యత్తులో పెన్షన్ కూడా వస్తుందని అన్నారు. పిఎఫ్ చెల్లిస్తున్న ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన లేక సాధారణంగా మరణించిన రెండు లక్షల నుంచి 7 లక్షల 50వేల వరకు భీమా కూడా ఉంటుందని అన్నారు. పిఎఫ్ చెల్లింపుదారులకు లోన్స్ సౌకర్యం కూడా ఉంటుందని, మూడు సంవత్సరాలు వరుసగా చెల్లిస్తే చాలా ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం నాగార్జున డైరీ లోని ఉద్యోగులు పిఎఫ్ చెల్లించడానికి అంగీకరించడంతో వారికి తోడ్పాటును అందిస్తూ నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు తో పాటు డైరెక్టర్ గణేష్ రావు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్, నాగార్జున డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్, డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైతుల బాధలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సివిల్ సప్ల య్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దా ర్ రవీందర్ సింగ్ ఆరోపి ంచారు. బుధవారం ఆయన పొలా లకు నీళ్ళు వదలక ఎండి పోయిన పంట పొలాలను వివిధ మండలల్లో పరిశీలన చేసినారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రైతుల పట్ల కానీ, పంటల పట్ల గాని అవగాహన లెకుండా కనీసం వ్యవసాయం మీద ముందు చూపు లేక సరైన టైంకు నీటిని విడుదల చేయలేదని అన్నారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల శాఖ నూతన కమిటీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



బిజెపి మండల శాఖ అధ్యక్షులు గా మేకల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులుగా అడేవు రమేష్, పడాల శ్రీనివాస్, ఊశన వేన ఉపేందర్, గొడ్డిటి సదయ్య, ప్రధానకార్యదర్శులు వేల్పుల రమేష్ ,కందునూరి ప్రమోద్ కుమార్ , కార్యదర్శులు కందుల సదయ్య ,నర్సింగరావు ,నర్ల బాపు ,జగన్ , సబ్బు మల్లయ్య కోశాధికారిగా కందుల రాజేందర్, యువ మోర్చా అధ్యక్షులు మామిడి ఉమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గాండ్ల రాజేశం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు పడాల శ్రీధర్ లు నియమితులయ్యారు.

## సీనియర్ పాత్రికేయున్ని పరామర్శించిన ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, ఎమ్మెల్యే కౌశిక్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కేంద్రానికి చెందిన సీనియర్ పాతికేయమిత్రుడు, ఈనాడు దినపత్రిక విలేఖరి గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఇటీవల బైక్ పై నుండి కింద పడి కాలు విరిగింది. విషయం తెలుసుకున్న హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ లు బుధవారం పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. వీరి వెంట మండల నాయకులు ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, భానుచందర్, స్వామి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మర్రి స్వామి, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**సూర్య, వీణవంక:**

వీణవంక మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ బుధవారం శంకరపట్నం మండలం కల్వల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దాసారపు భద్రయ్య కుమార్తె వివాహానికి, అదే విధంగా వీణవంక మండలంలోని మల్లన్నపల్లి గ్రామానికి చెందిన గాజుల పోచయ్య కుమార్తె వివాహాలకు బుధవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, భానుచందర్, స్వామి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మర్రి స్వామి, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు.

### - జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో సమావేశమైన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా వచ్చిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో ఎస్పీ సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధులపై సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవనంలో సాయుధ బలగాలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కేంద్రం సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందో బస్త్, కీలకమైన పాయింట్‌ల వద్ద నియమించడం జరుగు తుందని ఆయన వెల్లడించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడంలో లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని,సమస్యాత్మక గ్రామాలపై,ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా పెంచాలని





ఆదేశించారు. కేంద్ర బలగాలకు సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులకు తెలియ జేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు,చెక్ పోస్ట్ లు, జిల్లా భౌగోళిక పరిస్థితులను కేంద్ర సాయుధ బలగాల అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రాచారి, సి.ఐ సధన్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కుమార్ , సిఐఎస్ఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 13న పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటు వేయలేని వారి కోసం ఫారం 12 డీ లను అందుబాటులో ఉంచామని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ కోసం ప్రత్యేక నోడల్ అధికారిని నియమిస్తామని, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని అర్హులైన వారందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు. రవాణా సేవలు ,మీడియా, విద్యుత్,



బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్, దూరదర్శన్, ఆకాశవాణి ,రాష్ట్ర మిల్క్ యూనియన్ , మిల్క్ కోఆపరేటివ్ సొసైటీలు,ఆరోగ్యశాఖ, ఫుడ్ కార్పొరేషన్ ,ఆర్టీసీ,అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్ తదితర 33 అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు ఇద్దరు పోలింగ్ అధికారులు, వీడియో గ్రాఫర్, సెక్యూరిటీ వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని, ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇస్తారని అన్నారు. పోస్టల్ బ్యాలెట్లు పొందడానికి ఫారం 12 డీలను సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందని, వ్యక్తిగత వివరాలు ఓటరు గుర్తింపు సమాచారం పోస్టల్ బ్యాలెట్ ఎందుకు కోరుతున్నారో చెప్పాలని, రిటర్నింగ్ అధికారి వాటిని పరిశీలించి అర్హత ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేస్తారని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసే ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద వెళ్ళి తమ ఓటు నమోదు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు పి.గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల వేములవాడ అర్డీఓలు రమేష్, రాజేశ్వర్ , డిఈఓ రమేష్ కుమార్ డిడబ్ల్యుఓ లక్ష్మి రాజం, ఏఓ రామ్ రెడ్డి, ఎలక్షన్ పర్యవేక్షకులు, ఈడిఎం శ్రీకాంత్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మికతతో ఐకమత్యం

## - ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**

ఆధ్యాత్మికతతో ప్రజల్లో ఐకమత్యం పెంపొందుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. కుమ్మరికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ చతుశుౕండాత్మక త్రిరాత్ర ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత, ఐకమత్యం పెంపొందుతుందని అన్నారు. గ్రామస్తులు సమిష్టి కృషితో ఆలయాన్ని అంగరంగ వైభవంగా నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే వెంట జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాల పరిశీలన

## -ప్రైవేట్ దవాఖానల్లో కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని పలు ప్రైవేట్ దవాఖానల్లో ఏర్పాటు చేసిన అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాలను తనిఖీ కమిటీ బుధవారం పరిశీలించింది. సిరిసిల్లలో లైఫ్ లైన్ హాస్పిటల్, వంశీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకుని వైద్య శాఖకు దరఖాస్తు చేసుకోగా, తనిఖీ కమిటీ బాధ్యులు డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీ రాములు, జిల్లా పౌర సంబంధాల అధికారి వీ శ్రీధర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాశ్ శుక్లా, ఎన్జీఓ అధ్యక్షుడు భాస్కర్, డీ పీ ఎం ఉమా, డిప్యూటీ డెమో బాలయ్య యంత్రాలను తనిఖీ చేశారు.



# గ్రామపంచాయతీని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్

**సూర్య తంగళ్ళపల్లి**

ఓబులాపూర్ గ్రామాన్ని సందర్శించిన మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య. గ్రామంలో మంచినీటి సమస్య వలన ప్రైవేట్ బోరు ద్వారా నీటి సరఫరా చేస్తున్న విధానాన్ని పరిశీలన, కంపోస్టు షెడ్డు,నర్సరీ సందర్శించి పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పలు రకాల రిజిస్టర్ లను పరిశీలన చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ వెంట ఎంపీడీవో జోగం రాజు, ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, ఎమ్ ఎల్ హెచ్ పి డా.అభినయ్ లు అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల నందు బేటి బచా వో బేటి పడాఓ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, బేటీ బచావో, బేటీ పడవో కార్యక్రమంలో భాగంగా పిల్లల రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు,పోష్ చట్టం, పి.సి. - పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించలి, గుడ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం వైద్య శాఖ అధికారుల అడపిల్లలకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమం, పోషక విలువలను వివరిస్తూ, పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు గురించి అవగాహన పెంచుకొని ఆందోళనలను తగ్గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐటిఐ. ప్రిన్సిపాల్ ఎ.నరసింహా చారి,టి.ఒ.దత్తాద్రి, డిఎ హెచ్ఎన్ఓ దోరుకమ్మ, హెచ్.ఈ మధు సూదన్,



ఎస్ఓ సాలమ్మ, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిక్షాటన చేస్తూ సిరిసిల్ల నేతన్నల నిరసన

## - వస్త్ర పరిశ్రమను ఆదుకోవడానికి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం ఉపాధి సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ , సిరిసిల్లలో నేతన్నల పరిస్థితిని ప్రభుత్వానికి తెలియజేయడంలో భాగంగా గురువారం సిరిసిల్లలో సిఐటియు ఆధ్వర్యంలో నేతన్నలు భిక్షాటన చేస్తూ నిరసన ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే వస్త్ర పరిశ్రమకు పేరుగాంచిన సిరిసిల్లలో ప్రస్తుతం సంక్షోభం వల్ల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది పవర్లుమ్, అనుబంధ రంగాల కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేక అప్పులు చేస్తూ కుటుంబాలను పోషించుకునే దుస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేతన్నలకు చేయూత అందించి,వారి బతుకులను బాగు చేయాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా నేత కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి ముఖ్యమంత్రి వెంటనే సిరిసిల్లలో నేతన్నలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని కోడం రమణ హెచ్చరించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంలో భాగంగా శుక్రవారం చేనేత జౌళి శాఖ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున వంటా వార్పు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవర్లూమ్ అనుబంధ రంగాల కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరిమల్ల సత్యం , ఉడుత రవి , ఒగ్గు గణేష్ , సదానందం , భాస్కర్ , క్రిష్ణ , ఇస్తారి , రాజు , సురేష్ , తిరుపతి , శంకర్ , శ్రీనివాస్ , సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమ ప్రభుత్వం మాది

## - రైతాంగానికి సాగునీరు అందించడంలో విఫలం
## - మాజీ మంత్రి, పెద్దపల్లి భారాసా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి సాగునీరు అందించడం లో పూర్తి గా విఫలమైందని మాజీ మంత్రి, పెద్దపల్లి భారాసా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. బుధవారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని భోజన్న పేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రైతు ప్రభుత్వమని చెప్పి రైతులను ఆగం చేస్తున్నదన్నారు. ఎండిపోయిన పంటలకు రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసగించిన కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికలు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. రైతులు సచ్చిపోతున్నా. ..ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతుల బాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అరచేతిలో వైకుంఠం చూపిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద మూడు పిల్లర్లు కుంగితే దానిని సాకుగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను ఎండబెట్టి, సాగునీళ్లు ఇవ్వకుండా రైతులను కన్నీరు పెట్టిస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలన్నారు. రైతుభరోసా పథకం ద్వారా రైతులకు ఎకరాకు రూ.15,000ల సాయం, 2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతులను కన్నీరు పెట్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుం డవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, బారస పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ , మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, బాలసాని ఈశ్వర్, మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, ఆవుల కిషన్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మేకల కుమార్,సలెంద్ర రాములు,కిట్టు, ధర్మపురి,ఉప్పు రాజ్ కుమార్, పుదరి చంద్రశేఖర్, వార్త శ్రీధర్, బాలసాని నరేష్,జక్కుల శ్రీకాంత్, ఎల్లారెడ్డి,శంకర్, ఆనంద్, తిరుపతి, వెంకటేశం, ప్రవీణ్, నర్ల అంజయ్య, కారెంగుల అజయ్, బత్తుల లింగయ్య ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ల ద్వారా విద్యార్థులకు సరైన గైడెన్స్ అందించాలి

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - 100 గ్రామాల్లో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు సరైన గైడేన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాబోయే వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో లిభారత్ దేఖోలి టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. సమ్మర్ క్యాంప్ ను వినియోగించుకుని వాలంటీర్లు విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి కలిగే విధంగా గైడేన్స్ ఇవ్వాలని అన్నారు. సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను సైతం బోధించాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో పాల్గొని విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధించాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వాలంటీర్లు చేస్తున్న బాధ్యత చాలా గొప్పదని, సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు మంచి అంశాలను నేర్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమ్మర్ క్యాంపులో రిజిస్టర్ చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 63 మంది వాలంటీర్లకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పట్ల శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎం.ఈ.ఓలు, టీచర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన
# సమాచారాన్ని అందించేందుకు మీడియా సెంటర్ ప్రారంభం

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచా రాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేం దుకే మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ జిల్లా ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విభాగాలను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం మీడియా సర్టిఫికే షన్ అండ్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. పెయిడ్ న్యూస్ ను గుర్తించడంతో పాటు ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. సోషల్ మీడి యాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్లు, సోషల్ మీడియా, మూవీ హౌస్లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్ శ్రీధర్, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, డీఐఓ శివ రాములు, అధికారులు ఉష, సిబ్బంది శ్రీధర్, రాజ్ కుమార్ రాంబాబు,శ్రీధర్ చిట్టెమ్మ పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

## - ఇంస్టాగ్రామ్,ఫేస్బుక్ లలో అపరిచిత వ్యక్తుల మేసేజ్ లకు స్పందించవద్దు.
## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సోషల్ మీడియా వేదికగా విద్యార్థినులు మహిళల పట్ల వేధింపులకు పాల్ప డితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పరిదిలో మహిళలు, విద్యార్థినిల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన చర్యలు తీసు కుంటున్నామని వెల్లడించారు. మహిళలకి ప్రయాణాల్లో, పని ప్రదేశాల్లో , ఇతర చోట్ల ఎదురయ్యే వివిధ రకాల వేధింపుల నుండి రక్షణ కోసం జిల్లాలో షి టీమ్స్ బృందాలు అన్ని వేళలా అందుబాటులో ఉండి వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతున్న దన్నారు. ఈ మధ్య కాలంలో ఫెక్ ఐడి లతో ఇంస్టాగ్రామ్,ఫేస్ బుక్ అకౌంట్ లు క్రియేట్ చేసి,లేదా మహిళల సోషల్ మీడియా అకౌంట్స్ ని హ్యాక్ చేయడంతో పాటు అసభ్యకర వీడియోలు, ఫోటోలు పంపుతూ మహిళలు,విద్యార్థినుల వేధింపులు గురి చేస్తున్న పిర్యాదులు నమోదవు తున్నట్లు ఎస్పీ తెలిపారు. వేధింపులకు పాల్పడే పోకిరిల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, సోషల్ మీడియా వేదికగా ఆడపిల్లలను, మహిళలను వేధించినా, అసభ్యంకర ఫొటోలు, వీడియోలు పంపినా, సోషల్ మీడియా అకౌంట్లలో పోస్టు చేసినా, మిత్రులకు షేర్ చేసినా, తీవ్రమైన నేరంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియా వేధింపులపై మహిళలు విద్యార్థులు ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

# ఛాయ్ తాగుతూ..... సమోసా తింటూ.... ఎంపీ అభ్యర్థి వినోద్, ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ఓ హెూటల్ లో కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లు బుధవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఛాయ్ తాగుతూ... సమోసా తింటూ సరదాగా కాసేపు గడిపారు. ప్రజలతో, కార్యకర్తలతో పలు విషయాలను ముచ్చటిస్తూ సరదాగా కాలక్షేపం చేశారు. రైతుల బాధలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.



# సమాజానికి రౌడీలుగా కాకుండా మీ పిల్లలకు మంచి తండ్రిలా జీవించండి

## -ఇప్పటికైనా భార్య, పిల్లలు కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మారండి

## -రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ లో సీపీ శ్రీనివాసులు

**1సూర్య-గోదావరిఖని:**

సమాజానికి రౌడీలుగా కాకుండా మీ పిల్లలకు మంచి తండ్రిగా జీవించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు రౌడీ షీటర్లకు సూచించారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్ మార్పులో భాగంగా వారికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలని, నేరస్తులు తొందర పాటులో నేరాలు చేసినా సరే తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు



పడుతుందనే వాస్తవ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సూచించారు. రౌడీ షీటర్ లు తమ భార్య, పిల్లలు, కుటుంబం భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ ను కూడా నాశనం చేస్తుందని వివరించారు. మీ పిల్లలకు ఓ మంచి తల్లిదండ్రులుగా, వారి మనసులో మా నాన్న మంచి వాడు అనే హీరో స్థాయిని సంపాదించుకోవాలని అన్నారు. నేర ప్రవృతి లో మార్పు రాకపోతే చట్ట పరిధిలో కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. రౌడీ షీటర్ ల కదలికలు, చర్యలకు సంబంధించి తమకు ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తనతో ఉండాలని కోరారు. ఏలాంటి ప్రలోభాలకు గురై నేరాలకు పాల్పడకూడదని, ఎవరైనా నేరాలకు పాల్పడినప్పుడు నేరాలు జరగకుండా నియంత్రణలో క్రైమ్ స్టాపర్స్ గా ఉండాలని తెలిపారు. భూకబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని



హెచ్చరించారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని మరో మారు సీపీ హెచ్చరించారు. పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తో పాటు గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ కు చెందిన సీఐ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి

## -అక్రమంగా బెల్ట్ షాప్ లు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు - చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

**సూర్య కోనరావుపేట:**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పార్లమెంట్ ఎన్నికల పై వివిధ రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా నిబంధనలు అతిక్రమించి కార్యక్రమాలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.ఎన్నికల్లో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా ఆయుధాలు డిపాజిట్ చేయాలి అన్నారు. గ్రామాల్లో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ముమ్మరంగా దాడులు నిర్వహించి మద్యం స్వాధీనం చేసుకోవడంతో



పాటు పలువురిపై కేసులను నమోదు చేసినట్లు గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు తీసుకుపోవద్దని ఆయన సూచించారు. అత్యవసరంలో అధిక మొత్తంలో నగదు తీసుకెళ్తే సంబంధిత రశీదులు ఉండాలని




తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు చేయొద్దని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఎన్నికలు సజావుగా సాగేలా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు.

## - జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో సమావేశమైన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛ గా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట వ్మైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. పార్లమెంట్ ఎన్ని కల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహా యంగా వచ్చిన కేంద్ర సాయుధ పోలీసు బలగా లతో ఎస్పీ సమావేశమయ్యారు. ఎన్నికల సమ యంలో నిర్వహించాల్సిన విధులపై సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ భవనంలో సాయుధ బలగాలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కేంద్రం సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందో బస్త్, కీలకమైన పాయింట్ల వద్ద నియమించడం జరుగు తుందని ఆయన వెల్లడించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడంలో లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని,సమస్యాత్మక గ్రామాలపై,ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా పెంచాలని





ఆదేశించారు. కేంద్ర బలగాలకు సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారు లకు తెలియ జేయాలని సూచించారు. ఈ సంద ర్భంగా ఎస్పి జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు,చెక్ పోస్ట్ లు, జిల్లా భౌగోళిక పరిస్థితులను కేంద్ర సాయుధ బలగాల అధికా రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రాచారి, సి.ఐ సధన్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ అనిల్ కుమార్ , సిఐఎస్ఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యోతిష్మతీ విద్యార్థి శవం లభ్యం

**సూర్య తిమ్మాపూర్.**

ఈ నెల ఒకటో తేదీన జ్యోతిష్మతీ కళాశాల నుండి బయటకు వెళ్లి అదృశ్యమైన ఎనగంటి అభిలాష్ (20) మృత దేహం లభ్యమైనట్లు ఎల్ఎండీ పోలీసులు తెలిపారు. తిమ్మాపూర్ సీఐ స్వామి, ఎల్ఎండీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల ఒకటో తేదీన జ్యోతిష్మతీ ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న ఎనగంటి అభిలాష్ కళాశాల హాస్టల్ నుండి అదృశ్యమైనట్లు తండ్రి ఎనగంటి శ్రీనివాస్ ఈ నెల మూడో తేదీన ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశాము. అప్పటి నుండి ఇప్పటి వరకు పలు కోణాల్లో ధర్యాప్తు చేపట్టగా.. ఈ రోజు మహాత్మనగర్ శివారులోని జ్యోతిభాపూలే పాఠశాల సమీపంలోని గవ్వ రవీంధర్ రెడ్డి వ్యవసాయ బావిలో అభిలాష్ మృత దేహమును గుర్తించడమైనది. బావిలో శవాన్ని బయటకు తీసి బట్టలను, సెల్ పోన్ ఆధారంగా అభిలాష్ శవంగా తండ్రి శ్రీనివాస్, బంధువులు గుర్తించినారు. అభిలాష్ మృతదేహానికి అక్కడే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించాము. కాగా అభిలాష్ మృతిపై అనుమానాలు ఉన్నట్లు తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా ఆ కోణంలో ధర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నీటి వృధాను అరికట్టాలి

## - సామాజిక కార్యకర్త వేణుగోపాల్

**సూర్య, హుజురాబాద్**

వేసవికాలంలో నీటి కొరత నెలకొనే పరిస్థితి ఉన్న తరుణంలో కొందరు నీటిని వృధా చేస్తూ, తాగునీటి ఎద్దడికీ కారకులవుతున్నారని, తక్షణమే నీటి వృధా ను ప్రజలు స్వచ్ఛందంగా అరికట్టాలని సామా జిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ కోరారు. బుధ వారం హుజురాబాద్ పట్టణంలో ఆయన మాట్లా డుతూ ఈ సంవత్సరం వాతావరణం అనుకూ లించక వర్షాలు తక్కువ పడ్డాయని, దీంతో నీటి ఎద్దడి నెలకొందని ఆయన అన్నారు. ఎంతో ముందు చూపుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా పట్టణాలలో, గ్రామాలలో ఇంటింటికి పైపు లైన్లు వేసి నీటి సౌకర్యం కల్పించగా కొందరు మిషన్ భగీరథ నీరును పట్టించుకోకుండా పైపులను వృధాగా వదిలేస్తుండడంతో నీరు వృధాగా పోతుందని, అలాగే వాకిళ్ళు, మోటార్ పైపులతో పడుతూ నీళ్లను వృధా చేస్తూ తాగునీటి కొరత సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్క రాష్టలైన కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో నీటి ఎద్దడి నెలకొని అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండగా చూసి కూడా ఇక్కడి ప్రజలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రానంతవరకు నీటి వృధా జరుగుతూనే ఉంటుందని, ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తాగునీటి ఎద్దడి పూర్తిస్థాయిలో రాకముందే మేలుకొని నీటిని పొదుపుగా వాడుకుంటూ నీటి వృధాను అరికట్టాలని ఆయన తెలిపారు. అధికారులు సైతం ప్రజలకు నీటి వృధాపై అవగాహన కల్పించి, తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా కాలభైరవ విగ్రహ ప్రతిష్ట

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం మార్కండేయ నగర్ లో బుధవారం శ్రీ కాలభైరవ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.. విగ్రహ దాత , బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ అర్చకులు సంపత్ శర్మ, వేద పండితులు చెన్నూరు సృజన్ శర్మ ల వేదమం త్రోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమటం తిరుపతి, బైరి ప్రకాష్, మహేష్, గుంజేటి శివకుమార్,అవదుర్తి శ్రీనివాస్, అందే మహేష్ , కిషోర్, నల్ల రాజేశం, బేతి బిక్షపతి, మంచికట్ల సూర్య భాను, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత అభివృద్ధికి కృషి

## - సహాయ సంచాలకులు చరణ్

**సూర్య, హుజురాబాద్**

చేనేత సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని సహాయ సంచాలకులు చరణ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం 70 వ వార్షిక 81 వ మహసభ జరిగింది. సభకు సంఘ పర్సనల్ ఇంచార్జ్ ఎలిగేటి ఉపేందర్ అధ్యక్షత వహించగా, అభివృద్ధి అధికారి వై. శ్రీకాంత్ రెడ్డి, బి. అనిత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సభ్యులు నూతన ఆవిష్కరణల ప్రకారం వస్త్రాలను ఉత్పత్తి చేయాలని, సంఘ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. సభ్యులు నవీన రకాల ఉత్పత్తులను నాణ్యతతో తయారు చేయాలని, చేనేత మిత్ర డబ్బులను, తృప్తి డబ్బులను విడుదల చేయడంలో సహాయపడతారని అన్నారు. వస్త్ర ఖరీదుకు తమ సహాయాలను అందిస్తామని హామీ ఇచ్చారు. సంఘ నాయకులు మాట్లాడుతూ అధిక మొత్తం ఉత్పత్తి వస్త్రాలు నిల్వయుండి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. గత ఆరు నెలలుగా చేనేత మిత్ర డబ్బులు రావడం లేదని, వెంటనే వాటిని ఇప్పించాలని కోరారు. ఈ మహాసభలో సంఘం నాయకులు వేముల యాదగిరి, గుండేటి మహాదేవ్, సుధాకర్, సత్యనారాయణ, సుధాకర్, సుమలత, తిరుపతి, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.